ప్రజాశక్తి

గురువారం 28 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కట్టలేరుపై వంతెన కలేనా ?

పాతది కూలి ఇప్పటికి ఐదేళ్లు ● ప్రభుత్వాలు మారినా ఫలితం శూన్యం

టిడిపి, వైసిపి పాలకుల నిర్లక్ష్యం ● సిపిఎం 'చలో అసెంబ్లీ'ని భగ్నం చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగించేందుకు వారధిగా ఉన్న వంతెన కూలిపోయి ఐదేళ్లవుతున్నా పాలకుల్లో చలనం లేకుండా పోతోంది. ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరుపై 1977లో సుమారు రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం జరిగింది. నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రజలు ఈ వంతెన పైనుండి రాకపోకలు సాగించేవారు. విజయవాడ, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, ఎ.కొండూరు, (మిగతా 6లో)

కూలిన వంతెన

మాట నిలుపుకోని ఎంఎల్‌ఎ రక్షణనిధి

2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన రక్షణ నిధి పోటాపోటీగా చేసిన ప్రచారంలో వంతెన నిర్మించడం టిడిపికి చేతకాలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లవుతున్నా అమలు చేయలేదు. ఇటీవల కాలంలో ఆయన అనేకసార్లు నిధులు మంజూరైనట్లు ప్రకటనలు గుప్పించారు. ఓ సందర్భంగా రూ.19 కోట్లు మంజూరయ్యాయని, వారం రోజుల్లో శంకుస్థాపన కూడా చేస్తామని హడావుడి చేశారు. కానీ నిధులు వచ్చిందిలేదు, శంకుస్థాపన చేసిందీ లేదు.

నిధులు విడదల చేయని దేవినేని ఉమా

టిడిపి ప్రభుత్వ హయాంలో కూలిన ఈ వంతెనను అప్పటి జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పలుమార్లు సందర్శించి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ నిధులు విడుదల చేయలేదు.

సిఎం హామీ ఇచ్చి ఆరు నెలలు

ఇదంతా ఒకెత్తయితే సాక్షాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ ఏడాది మార్చి 19న తిరువూరులో జరిపిన పర్యటనలో వేలాది మంది సమక్షంలో ఎంఎల్‌ఎ రక్షణనిధి విజ్ఞప్తి మేరకు ఈ వంతెనకు రూ.26 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సిఎం ప్రకటించి ఇప్పటికి ఆరు నెలలవుతున్నా బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదు.

పలు రూపాల్లో సిపిఎం ఆందోళనలు

కూలిన వంతెన స్థానంలో కొత్తగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన ప్రజలు పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు స్వయాన సిఎం జగన్‌కు లేఖ అందజేశారు. ఫలితం లేకపోవడంతో ఈనెల 26వ తేదీ సిపిఎం నేతలు, కార్యకర్తలు 'చలో అసెంబ్లీ'కి ప్రయత్నించారు. దీంతో ఈనెల 25, 26 తేదీల్లో ముందస్తుగానే 26 మంది నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఆయా పోలీసుస్టేషన్లకు తరలించి 'చలో అసెంబ్లీ'ని భగ్నం చేశారు.

అంబేద్కర్ పార్కుకు మంత్రి సురేష్ ప్రారంభోత్సవం

పార్కును ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-విజయవాడ : అన్ని రకాల హంగులతో కృష్ణలంక జాతీయ రహదారి పక్కన రూపుదిద్దుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్కును బుధవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆధునిక హంగులతో ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా చిన్నారులకు, పెద్దలకు సేద తీర్చుకునేందుకు పార్కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కన్నుల విందు చేసే పచ్చని చెట్లు, మైదానం, చిన్నారులు ఆడుకునేందుకు అనువైనం వాతావరణం, ఓపెన్ జిమ్ ఈ ప్రాంత ప్రజలకు పార్కు అందుబాటులో ఉంటుందన్నారు. కష్ణలంక జాతీయ రహదారి పక్కనే డాక్టర్, బీ.ఆర్ అంబేద్కర్ పార్కును 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు, కార్పొరేషన్ జనరల్ విధుల నుంచి రూ. మూడు కోట్ల వరకు వెచ్చించి, పార్కును మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ చొరవతో తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విజయవాడ నగరంలో కళ కళలాడుతున్న పార్కులు నగర ప్రజలకు ఆహ్లాదం పంచుతూ మానసిక ప్రశాంతతకు చక్కటి ఆరోగ్యాన్ని అందిస్తున్నాయన్నారు. పొల్యూషన్ లేని, కాలుష్య రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాలనే లక్ష్యంగా పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజారెడ్డి, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, కార్పొరేటర్లు పుప్పాల నరసకుమారి, తాటిపర్తి కొండారెడ్డి, అడపా శేషగిరి, తంగిరాల రామిరెడ్డి, అదనపు కమీషనర్ ప్రాజెక్ట్స్ కే.వి సత్యవతి, ఎడిహెచ్ చొప్పర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై వామపక్షాల నిరసన

లెనిన్ సెంటర్లో ధర్నా చేస్తున్న వామపక్షాల నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలు, నిర్బంధాలకు వ్యతిరేకంగా పది వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ లెనిన్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్‌మీటర్ల ప్రతిపాదనను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని వామపక్షాల నేతలు, కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రం తీసుకువస్తున్న విద్యుత్ సంస్కరణల బిల్లును వైసిపి, టిడిపి వ్యతిరేకించాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు షాక్ ఇస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలూ రాజకీయంగా 'షాక్' ఇస్తారన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.ఖాదర్‌బాషా, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, డి.రమాదేవి, ఎన్.నర్సింగరావు, కె.సుబ్బరావమ్మ, జి.ఓబులేసు, అక్కినేని వనజ, ఆయా పార్టీ నాయకులు దాడాల సుబ్బారావు, ప్రభావతి, కె శ్రీదేవి, జిల్లా నాయకులు ఎ ఆంజనేయులు, బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి కృష్ణ, ఎల్ దుర్గారావు, నక్కా వీరభద్రరావు, ఇతర వామపక్షాల నేతలు పోలారి, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి

జననం: 1930

మరణం: 2022

శ్రీ మండవ కృష్ణారావు గారు

(వ్యవసాయశాఖ, విశ్రాంత అధికారి)

అనురాగం, ఆదర్శాలను రంగరించి మాకు జీవిత వైభవాన్ని పంచిన మీరు
భౌతికంగా మా నుండి దూరమై ఏడాది గడిచినా మీ వాత్సల్యం, స్మృతులు మాతో
పంచుకున్న అనుభూతులు ఎన్నటికీ మరువని మధుర జ్ఞాపకాలు...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ

భార్య : మండవ సుశీల మరియు కుటుంబసభ్యులు

ప్రథమవర్ధంతి : ది28-9-2023 గురువారంనాడు కృష్ణాజిలా చల్లపల్లి మండలం, నాదెళ్ళవారిపాలెంలోని మా స్వగృహము నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

30న విద్యార్థుల చలో విజయవాడ

పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ (విజయవాడఅర్బన్)

విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈ నెల 30వతేది ఎస్ఎఫ్ఐ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి విద్యార్థులందరు తరలిరావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రసన్నకుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పట్ల మొద్దునిద్ర పోతుందన్నారు. అసెంబ్లీ జరిగిన ఐదు రోజుల్లో విద్యార్థుల సమస్యల గురించి ఊసెత్తలేదని వాపోయారు. నాలుగున్నరేళ్ళ కాలంలో ఇచ్చిన హామీలు మాటలకే తప్ప అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. పథకాల అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలలో ఎందుకు కోతలు విధించారో సమాధానం చెప్పాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయడం సిగ్గుచేటన్నారు. డిగ్రీ విద్యలో 2018 నాటికి 3లక్షలు ఉండాల్సిన అడ్మిషన్లు 2023 విద్యా సంవత్సరానికి లక్షా 20వేలకు తగ్గడానికి ప్రభుత్వం విధానాలే కారణమని అన్నారు. కెజి నుండి పిజి ఉచిత విద్య హామీ ఇచ్చి జిఓ:77తో పేద విద్యార్థులకు పిజి విద్యను దూరం చేయడానికి ప్రభుత్వం సిగ్గుపడాలి. ప్రభుత్వ హాస్టళ్ళు ఆద్వానంగా మారాయని అరకొర వసతులతో, ఆకలి కేకలతో విద్యార్థులు అలమటిస్తున్నారని వాపోయారు. ధరలు పెరిగిన నేపధ్యంలో హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. సోమేశ్వరరావు, షేక్. జాహీదా, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, నాయకులు కుమార స్వామి, మధన్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

జిపిఎస్ ప్రతులు దహనం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిపిఎస్ చట్టం ప్రతులను దహనం చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం తన ఎన్నికల హామీ నుండి, మేనిఫెస్టోని దైవము లాంటిదని ,బైబిల్ లాంటిది, ఖురాన్ లాంటిది అని చెప్పి, తను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారన్నారు. ఉద్యోగులు ,ఉపాధ్యాయులకు పెన్షనర్లు ,నిరుద్యోగుల ఓట్లను పొంది అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాల తర్వాత ఉద్యోగులకి గొడ్డలి పెంటు లాంటి జిపిఎస్ విధానాన్ని అమల్లోకి తీసుకురావటం హేయమైన చర్య అన్నారు. దానికి బుధవారం శాసనసభలో చట్టం చేయటం, ఉద్యోగులను ఉపాధ్యాయులను సమాజాన్ని మభ్యపెట్టడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య , రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరినాథ్‌రెడ్డి, చిన్న నర్సరావు, ఎలమందయ్య , వెంకటాద్రి గంగరాజు, బిట్టు సత్యనారాయణ, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుడు గల్లంతు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం దాములూరు గ్రామంలో బుధవారం బాయిలర్ మిల్లు వద్ద పొలాలకు పురుగుమందు కొట్టిన వ్యవసాయ కూలీ కొణత మాత్మకూరు గ్రామానికి చెందిన కొండిశెట్టి నాగేశ్వరరావు(45) చేతులు కడుక్కుదామని నీటి గుంటలోకి దిగి గల్లంతు అయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నీటి గుంటలో వెతుకులాట ప్రారంభించారు. ఇటీవల ఈ గుంట నుండి మట్టి తవ్వకాలు జరిపినట్టు భారీగా లోతు ఉండటం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది.

కొనసాగిన టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-మైలవరం: సీఎం జగన్ చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నాడని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ మైలవరంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించారు. బుధవారం సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలన చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. **నందిగామ:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ నందిగామ రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో గత 19 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో బుధవారం పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య, వెల్ది శ్రీనివాస్‌రావు, కేసర సైదులు ఆధ్వర్యంలో నాయకులు నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి శ్రీరాం రాజగోపాల్, నెట్టెం శివరాం సంఘీభావం తెలిపారు. **తిరువూరు:** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తిరువూరు జైభావిసెంటర్‌లో టిడిపి ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష బుధవారం కూడా కొనసాగింది. దీక్షా శిబిరాన్ని టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు ప్రారంభించారు. **రెడ్డిగూడెం:** మద్దులపర్వ గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి నాగేంద్రమ్మ, మాజీ సర్పంచి రాఘవులు, వెంకటేశ్వరరావు, పాలంకి సత్యనారాయణరెడ్డి, శకుంతల, లక్ష్మీ పాల్గొన్నారు.

పిఎన్‌బిఎస్‌లో పర్యాటక దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ: పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బషీర్ అహ్మద్ విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాలకు ఆర్టీసి సర్వీసులను నడుపుటలో పిఎన్‌బిఎస్ పాత్ర లెక్కించదగిందని అన్నారు. పంచారామాలు, అరుణాచలం, అరకు వ్యాలి తదితర ప్రదేశాలకు బస్సులను నడిపి రూ.76 లక్షల ఆదాయాన్ని ఎపిపిటిడి అర్జించిందని అన్నారు. ఇటువంటి బస్సు సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని పర్యాటక ప్రదేశాల తోడ్పాటు అందించి భావితరాల కోసం ప్రాచీన సంపదను కాపాడుకోవాల్సిన బాద్యత మనందరి మీద ఉందని అన్నారు.

18న 'మిస్ అండ్ మిస్సెస్ ఎపి'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మహిళా మణుల ప్రతిభా పాటవాలను వెలికితీసే విధంగా ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మిస్ అండ్ మిస్సెస్ ఆర్గనైజర్ సతీష్ అడ్డాల తెలిపారు. పోటీలకు ఏవిధమైన రుసుము లేదని రిజిస్ట్రేషన్ కావాలనుకునే ఔత్సాహికులు ఇన్స్టాగ్రామ్ లో మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ పేజీ ఫాలో అయ్యి రిజిస్టర్ కావొచ్చు అని చెప్పారు. అక్టోబర్ 18 న హోటల్ హయత్‌లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని పేర్కొన్నారు. బందరు రోడ్డులోని బి.ఎన్. ఆర్ గోల్డెన్ డైమండ్స్ షో రూమ్‌లో బ్రోచర్ లాంచ్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రాండ్ ఫీనలేకు టాలీవుడ్ నుండి దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల, ప్రముఖ కెమెరామెన్ చోటా కె నాయుడు, నిర్మాత బన్నీ వాసు, హీరో సుహాస్ తదితర ప్రముఖులు హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమనికి బిఎన్‌ఆర్ గోల్డ్ ఎంతో సహకారం అందించిందని తెలిపారు. పోటీలలో 35 మిస్ కేటగిరి, 25 మిసెస్ కేటగిరిలు వుంటాయని ఎంపిక అయిన వారికి దుస్తులు, జ్యుయలరి తామే అందిస్తామని తెలిపారు. అంతకు ముందు మోడల్స్ ర్యాంప్‌పై హోయలొలికిస్తూ ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎన్‌ఆర్ జ్యూయాలర్స్ డైరెక్టర్ సిహెచ్ రమేష్, ఫ్యాషన్ ఫైరీ శ్రావణి, వాహిద్ హబీబ్ సుభాన్, వరప్రసాద్, నిఖితా భగవని, ప్రియ తేజ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పని చేస్తే అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-తిరువూరు: చేస్తున్న వృత్తిపై గౌరవం ఉంటే అనుకున్నది సాధించటం కష్టమేమీ కాదని భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ ఐసి) సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధీర్ బాబు అన్నారు. శాటిలైట్ ఆఫీస్ తిరువూరు బ్రాంచ్ లో ఏజెంట్లు సమావేశం మేనేజర్ రమేష్ అధ్యక్షతన బుధ వారం జరిగింది. పనిచేయకుండా ఫలితాలు రావటం లేదనటం కంటే ఫలితాలు ఆశించకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తే ఖచ్చితంగా ఫలితాలు పొందు తారని సుధీర్ బాబు తెలిపారు. జీవిత బీమా సంస్థల్లో ఎల్ ఐసి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందంటే కారణం ఎజెంట్ల కృషేనని అయన వెల్లడించారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: చెన్నుపాటీ శ్రీను యువత - పవర్ గయ్స్ అధ్వర్యంలో అరండల్ పేట వద్ద గణేష్ ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత నగర ప్రముఖులు చెన్నుపాటే శ్రీను వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. బేతాళ నృత్యాలు, కోలాటం, పలు సాంస్కతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఎం.వినయ్, వై.అప్పన్న, ఎన్. చిన్నా, టీ.గణేష్, ఎస్. కె.సాయిబాబు పాల్గొన్నారు. **కంచికచర్ల:** స్థానిక బంక్ సెంటర్‌లో 32వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాట నిర్వహించారు. రాత్రి సమయంలో తీన్ మార్, విద్యుత్ దీపాలు వెలుగులో విగ్రహాన్ని ఊరేగించారు. స్థానిక జుజ్జూరు రోడ్డులో దేవి రెడ్డి వారి వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నందిగామ: వచ్చే నెల ఒకటిన విజయవాడలో జరుగు తున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి నందిగామ యుటిఎఫ్ కార్యాలయం లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్లు నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 49 వసంతాలు గడిచాయన్నారు. విద్యా రంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమ కోసం ఎన్నో స్వతంత్ర ఉద్యమాలు, ఐక్య ఉద్యమాలు చేపట్టిందన్నారు. యుటిఎఫ్ స్వర్ణ వత్సవాల్లో భాగంగా ఈ నెల 29వ తేదీన యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ జాత నందిగామ వచ్చునని ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరినామరెడ్డి, నాయకులు చిన్నం నరసింహారావు, శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-నందిగామ: పట్టణ పరిధిలో వార్డు నందు స్వచ్ఛత హి సేవా కార్యక్రమము లో భాగంగా కాకతీయ స్కూల్ నందు బుధవారం విద్యార్థులకు డ్రాయింగ్, గ్రూప్ డిస్కషన్, స్పీచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరాం మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా ప్రచారం అక్టోబర్ 1 వరకు జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా చెత్తను తొలగించడం, రోడ్లు, కాలవలు పరిశుభ్రం చేయడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కమిషనర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బహుమతుల పంపిణీ చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ కమిషనర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాకాలపాటి కృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, రవికుమార్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ శివరామకృష్ణారావు మృతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన సీనియన్ జర్నలిస్టు తాడేపల్లి శివరామకష్ణారావు (67) బుధవారం మృతిచెందారు. కొద్దికాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తెలంగాణ రాష్ట్రం వరంగల్ పట్టణంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉదయం, వార్త, సాక్షి, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర దినపత్రికల్లో ఆయన పని చేవారు. విద్యార్థి దశ నుంచే రచనలు, కవితలు, పత్రికా సీరియల్స్, నవలలు, కథలు, పలు దిన, మాస పత్రికల్లో ప్రచురితం అయ్యాయి. సుమారు ఐదు దశబ్దాలు పత్రికారంగంతో పాటు పలు పుస్తక రచనలు చేశారు. పలు అకాడమీలకు సంబంధించి జాతీయ నాయకులు జీవితాలపై రాసిన రచనలు ప్రముఖల ప్రశంసలు అందుకున్నాయి. శివరామకృష్ణారావుకు ఇద్దరు సోదరులు, సోదరి, కుమార్తె ఉన్నారు.

జనసేన నేతల నిరసన, అరెస్టు

సితార సెంటర్‌లో నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గం అభివద్ధికి నిధులు కేటాయించనందుకు నిరసనగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పిలుపుమేరకు ఈ నెల 29న సితార సెంటర్ స్టేడియం వద్ద వాహన మిత్ర పథకం కోసం సిఎం వస్తున్న సందర్భంగా సీఎం గోబ్యాక్ అంటూ బుధవారం నిరసన తెలిపారు. సితార సెంటర్ వద్ద నిరసనకు దిగిన జనసేన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరిలో 26 మందిని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు, మరొక 10 మందిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్‌ను సితార కూడలివద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా ఇంటి వద్దనే టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం హౌస్ అరెస్టు చేశారు.

ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న ఆర్. రఘు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వ్యవసాయ కార్మికుల సమస్యలపై అక్టోబర్ 28, 29 తేదీలలో జరిగే జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు పిలుపునిచ్చారు. స్థానిక సిబిసిఎన్ సి చర్చి ఆవరణలో జరిగిన మండల వ్యవసాయ కార్మిక, కెవిపిఎస్, ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంతో పాటుగా ఆర్థిక మాంద్యం, అధిక ధరలు ప్రజల నడ్డి విరుస్తున్నా యని..ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తే దేశాన్ని రక్షిస్తుందని అన్నారు. అటువంటి గ్రామీణ వ్యవసాయ కార్మికులు దళితులు చేతిలో ఉన్న కొద్దిపాటి చిన్న ఆధారాలు రెండిటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధ్వంసం చేయటానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. సి.ఐ టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియచేస్తుందన్నారు. వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.పవన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కమిటీ పూర్తి బాధ్యత తీసుకొని పనిచేస్తుందని.. 29 తేదీ విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే దళిత రక్షణ భేరీ ధర్నాకు జిల్లా నుండి మండలం నుండీ కూడా కదలి రావాలన్నారు.వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలం ప్లీనమ్ సమావేశాలు నిర్వహించే శక్తిసామర్థ్యాలు కలిగివుందని. అయితే దానిని నిరూపించటానికి ఉద్యోగవర్గాల రాజకీయ వర్గాల సహాయ సహకారాలు గ్రామాల్లోని ప్రజల తోడ్పాటు ,కార్యకర్తల సమిష్టి కషి ఎంతో కీలకం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సీనియర్ నాయకులు పిడుగు దేవసాయం మండల దళిత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పెయ్యల సురేష్ బాబు ,కెవిపిఎస్ మండల అధ్యక్షులు మేకల ఏసురత్నం,వత్తిదారుల సంఘం మండల నాయకులు కళ్లేపరపు రంగారావు, ఆర్.ఎం.పి కోరుమిల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

లభించని ఆదినారాయణ ఆచూకీ

- పోలీసులు ముమ్మర గాలింపు

ఆదినారాయణ (ఫైల్)

ప్రజాశక్తి-మోపిదేవి : రాష్ట్ర మంత్రి జోగి రమేష్ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ ఆదినారాయణ ఆచూకీ లభించలేదు. ఈనెల 25వ తేదీ సోమవారం ఉల్లిపాలెం-భవానిపురం వారధిపై కనిపించకుండా పోయిన ఆదినారాయణ బైకుపై సూసైడ్ లెటర్ లభించింది. దానిని బట్టి అతను బ్రిడ్జిపై నుంచి కృష్ణా నదిలోకి దూకి చనిపో యాడు అని బంధువులు పోలీ సులు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. ఆదినారాయణ కనిపించకుండా పోయి రెండు రోజులు పైగా గడుస్తున్నా ఇప్పటివరకు కృష్ణా నది తీరం వెంబడి గాని హంసలదీవి బీచ్ పరిసరాల్లో గాని జల్లెడ పట్టి గాలిస్తున్న మృతదేహం లభించిన దాఖలాలు లేవు. పెడన మండలం కాకర్లమూడికి చెందిన ఎరగాని ఆదినారాయణ తల్లిదండ్రులు, అన్నతో కలిసి జీవిస్తున్నాడు. మంత్రి జోగు రమేష్‌కు బాగా సన్నిహితులు కావడం వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. అయితే బైక్ తోపాటు లభించిన సూసైడ్ లెటర్ లో సుదీర్ఘంగా ఆదినారాయణ తన కష్టాలన్నీ పేర్కొన్నట్లు తెలుస్తోంది. సమాజంలో గౌరవంగా బతికి చేసిన అప్పులను తీర్చలేక పరువు పోగొట్టుకుని బతకడం కన్నా తనకు మరణమే సరైనదని అనిపిస్తున్నట్లుగా భావిస్తూ నా గురించి కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దని సూచించారు. సుదీర్ఘంగా నాలుగు పేజీల లేఖ రాయడం బట్టి చూస్తే ఆదినారాయణ అదశ్య మయ్యే ముందు చాలా సంఘర్షణకు గురయ్యాడని అనిపిస్తోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పెడన పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు కాగా సోమవారం నుంచి ఇప్పటివరకు ముమ్మరంగా గాలిస్తున్నామని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. బుధవారం మంత్రి జోగి రమేష్ స్వయంగా కాకర్లమూడి వెళ్లి ఆదినారాయణ కుటుంబ సభ్యుల ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

స్వచ్ఛ చల్లపల్లికి సహకరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు 2,893వ రోజు పారిశుధ్య సేవలు పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో నిర్వహించారు. రహదారి వనాల్లో మొక్కలు ట్రిమ్మింగ్ చేసి పిచ్చి మొక్కలు, చెత్త తొలగించారు. స్వచ్ఛ కార్యకర్తలు డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపాల్ నల్లూరి రామారావు, ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి, నరసింహారావు, భోగాది వాసుదేవరావు, అడపా గురవయ్య, పసుపులేటి సత్యం, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొని శ్రమదానం చేశారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి: చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : పాడి రైతుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.పాడి రైతు సంక్షేమం మన మతం.. అలుపెరగని సేవ మన అభిమతం' అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని రేమల్లె, సింగన్న గూడెం సొసైటీలను సందర్శించి అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కంటే పాల ఉత్పత్తి పెరిగిందని, నిర్వహణలో ప్రతి రైతు యాజ మాన్య పద్ధతులు పాటించాలని చలసాని ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ సొసైటీ అధ్యక్షులు వై.బాపయ్య,ఎమ్. కష్ణ కుమారి, సొసైటీ పాలక వర్గ సభ్యులు, సూపర్వైజర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న చలసాని ఆంజనేయులు

చల్లపల్లి సిఐగా నాగప్రసాద్ బాధ్యతలు

ప్రజాశక్తి-చల్లపల్లి : నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కషి చేస్తానని చల్లపల్లి నూతన సిఐగా నియమితులైన సిఐ సిహెచ్.నాగప్రసాద్ తెలిపారు. నాగప్రసాద్ బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనను చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి ఎస్ఐలు సిహెచ్.చినబాబు, కుడిపూడి శ్రీనివాసు, సిహెచ్.పద్మ, పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో సత్కరించి స్వాగతం పలికారు.

నిస్వార్థ సేవకు ప్రతిరూపం వెంకట కృష్ణారావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాజకీయాలను సేవాగా భావించి సమాజానికి నిస్వార్థమైన సేవ చేసిన వ్యక్తి మండలి వెంకటకృష్ణారావు అని మాజీ అధ్యక్షులు తోటకూర ప్రసాద్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి కీర్తిశేషులు మండల వెంకటకృష్ణారావు 27వ వర్ధంతిని అవనిగడ్డలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ 1977లో దివిసీమలో ఉప్పెన సంభవించినప్పుడు బాధితులకు పూర్తిస్థాయిలో అండగా నిలిచి వారి అవసరాలు తీర్చిన మహనీయుడు వెంకట కష్ణారావు అన్నారు. ధ్వంశమైన దివిసీమను పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తాను చేపట్టిన సత్కార్యం పూర్తి అయ్యేవరకు విశ్రమించకుండా పరిశ్రమించిన నాయకుడు మండల వెంకటకష్ణరావు అన్నారు. ఈ సందర్భంగా తొలిసారి రాజీవ్ సెంటర్లోని మండల వెంకట కష్ణారావు విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి చిన్నబాబు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండల వెంకట్ రామ్ గాంధీ, క్షేత్ర కమిటీ కార్యదర్శి మతి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు

30న 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : ఈ నెల 30 తేదీ నుండి ప్రారంభమవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీ నుండి నెలరోజులపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం అయినందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు డిఎం హెచ్ ఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా అధికారులను, ఆర్డిఓ లను సమన్వయ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. ప్రజలు తమ పేర్లను, ఆరోగ్య పరిస్థితులను నమోదు చేసుకునేందుకు వీలుగా అంతర్జాలం తో కూడిన ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీ యూనియన్లతో సంప్రదించి అక్కడ అనువైన చోట పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ పి వెంకటరమణ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, వైద్యాధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘంటసాలలో హెరిటేజ్ వాక్

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాల గ్రామ పర్యాటక అభివద్ధికి విశేష కషి చేస్తున్నట్లు పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ జి.రామలక్ష్మణరావు తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ఘంటసాలలోని ప్రాచీన జలదీశ్వర స్వామి దేవస్థానం వద్ద నుంచి పురాతన బౌద్ధ క్షేత్రం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షు ధర్మదజ బంతేజి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రామలక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ ఘంటశాల అభివద్ధిని కాంక్షించి ఈ గ్రామాన్ని నేషనల్ టూరిజం, రూరల్ టూరిజం అవార్డులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఘంటసాల ఎంపిక కాగా, రాష్ట్రస్థాయిలో లేపాక్షి, ఘంటసాల అవార్డులు పొందే అవకాశం ఉందని ఆయన ప్రకటించారు. ఘంటసాల గ్రామ పర్యాటక అభివద్ధికి జడ్పీ మాజీ వైస్ చైర్మన్, టూరిజం గైడ్ గొర్రెపాటి వెంకట రామకష్ణ చేస్తున్న కషి ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో ఐటిఐ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

అవనిగడ్డ సిఐగా రమేష్ బాధ్యతలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నూతన సిఐగా ఎల్. రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ సర్కిల్ పరిధిలో నిరంతరం ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, చట్ట వ్యతిరేక చర్యలపై ఉక్కు పాదం మోపటం, త్వరలో జరగబోయే ఎన్నికల దష్ట్యా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా చెడు నడత కలిగిన వారిపై నిరంతరం పర్యవేక్షణ సిబ్బంది సమస్యల పరిష్కారం వంటి అన్ని రకాల సమస్యలపై చట్ట ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : భారతదేశ ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్, విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ .పి. ఎస్ స్కూల్ నందు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాణి భగత్‌సింగ్, జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ గుడివాడ పట్టణ కార్యదర్శి ఎస్ . సమీర్, రాజు, నవీన్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, యువతకు ఆదర్శంగా నిలిచిన భగత్ సింగ్ జయంతి సందర్భంగా బుధవారం హనుమాన్ జంక్షన్ లోని మానవతా సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఏలూరు రోడ్ లోని యూనిట్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత శాఖ అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి, సెక్రటరీ కళ్ళేపల్లి నారాయణరావు, ట్రెజరర్ పాబోలు గణేష్ బాబు ,వేగిరెడ్డి సూర్యనారాయణ,వడ్డీ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

క్లబ్‌ల ద్వారా పర్యాటకంపై అవగాహన

జిల్లా అధికారి అరుణ

ప్రజాశక్తి-విజయవాడ

విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు యువ టూరిజం క్లబ్‌లు దోహదపడుతున్నాయని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆర్. అరుణ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం మినిస్ట్రీ ఆఫ్ టూరిజం, జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వద్ద జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆర్.అరుణ, మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అధికారులు భవిష్యత్ తరాలకు స్థానిక సంస్కృతి వారసత్వాన్ని పరిరక్షించి గౌరవిస్తానని, వన్య ప్రాణుల సంరక్షణకు దోహదపడతానని, సింగిల్ యూజ్ ప్లాస్టింగ్ వాడకాన్ని తగ్గిస్తానని జిల్లాకు చెందిన యువ టూరిజం క్లబ్స్‌కు చెందిన 60 మంది విద్యార్థులతో ట్రావెల్ ఫర్ లైఫ్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై అవగాహన కల్పించడంతో పాటు పర్యాటక ప్రదేశాలు విభిన్న సంస్కృతులపై ఆసక్తి కనబరచేలా యువ టూరిజం క్లబ్‌ల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో యువ టూరిజం క్లబ్‌లోని సభ్యులు నైపుణ్యం కలిగిన టూరిస్ట్ గైడులుగా సేవలందించేందుకు దోహదపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి బోర్డ్స్ క్లబ్ అధ్యక్షులు తరుణ్ కాకాని, మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అధికారులు చేతన్ జెడ్డార్, రవి, నలంద, భారతి విద్యానికేతన్, సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్, మెగ్రిస్టెల్లా కాలేజీలకు చెందిన యువ టూరిజం క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం, బూచవరం, రావికంపాడు, బలుసుపాడు, త్రిపురవరం, రావిరాల, గౌరవరం, కౌతవారి అగ్రహారం గ్రామాల్లో జరుగుతున్న భూసర్వే పనులు జరుగుతున్నాయి. బుధవారం బూచవరం, రావికంపాడు, కె.అగ్రహారంలలో జరుగుతున్న సర్వేను తహశీల్దార్ ఎం.సూర్యారావు పరిశీలించారు. రీ సర్వే జరుగుతున్న భూములకు సంబంధించిన రైతులు వారి భూములు సర్వే జరిగే సమయంలో వారి దస్తావేజులు, పట్టాదారు పాసుపుస్తకములు తీసుకొని హాజరు కావాలని తెలిపారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం జరిగిది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం చిట్టిబాబును కాంప్లెక్స్ ఛైర్మన్ సత్యనారాయణ, సెక్రటరీ నేలవల్లి రమేష్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ బియాల రామారావు, కొండయాచారి, సిహెచ్ మూర్తి, ప్రధానోపాధ్యాయిని బాదరాభి పాల్గొన్నారు. **గంపలగూడెం:** విద్యార్థులకు గుర్తుండే విధంగా విద్యాబోధన ఉండాలని విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి.కిరణ్‌కుమార్, సీఆర్పీలు అచ్చమ్మ, ఎం గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-గంపలగూడెం: ఈ నెల 26వ తేదీన కృష్ణాజిల్లా గుడివాడలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభాను కనబరిచినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గుర్రం గోపాలరావు తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. 17 సంవత్సరాలలోపు సాఫ్ట్బాల్ జి గోపి, బేస్ బాలు శివగోపాలకృష్ణ, ఎస్కే జాన్ భీ, అదేవిధంగా 14 సంవత్సరాల్లోపు ఎం హారిక ఎంపిక కాగా, బేస్బాల్ నుండి ఎం రితిక స్టాండ్ బైగా ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల హెచ్ఎం ఎం.శేషంరాజు అభినందించారు.

'బిసిల సమస్యల పరిష్కారానికి కృషి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ చెప్పారు. చిట్టినగర్ అమ్మవారి దేవస్థానం ఆస్థాన మండపంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ ఉపాధ్యక్షులు తమ్మిన దుర్గారావు సారథ్యంలో పలు బీసీ కులాల సభ్యులు సుమారు 60 మంది సంఘంలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీలందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ, ప్రధాన కార్యదర్శి సీతమ్మ, ప్రచార కమిటీ అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి నేతలు

పాలిక్యాబ్ విస్తరణకు ప్రణాళిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద వైర్లు, కేబుల్స్ తయారీ సంస్థ పాలిక్యాబ్ ఇండియా సరికొత్తగా గుర్తింపు బ్రాండ్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇంద్ర జై సింగ్ తెలిపారు. నగరంలోని పాలిక్యాబ్ సంస్థ రీజనల్ కార్యాలయంలో ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేబుల్స్, వైర్ల తయారీలో ప్రసిద్ధి చెందిన పాలిక్యాబ్ ఆధునిక గృహాల కోసం సమగ్రమైన విద్యుత్ పరిష్కారాలను అందించేందుకు కొత్త బ్రాండ్‌లను రూపొందించినట్లు తెలిపారు. ఐడియాస్ కనెక్టెడ్ పేరుతో నూతన ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు తెలిపారు. రానున్న కాలంలో పెద్దఎత్తున మరిన్ని ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

ఖాళీ ప్లేట్లతో కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ రైల్వే స్టేషన్లో రక్షక్ మరియు పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు చట్టవిరుద్ధంగా పనిలో ఆపబడిన కార్మికులు పని కావాలని చేస్తున్న నిరసన ధర్నాలు 76వ రోజుకు చేరింది. బుధవారం డిఆర్ఎం కార్యాలయం వద్ద ఖాళీ పళ్ళాలతో కార్మికులు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటేశ్వరరావు, ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులను తెప్పించడానికి రైల్వే అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని, జీవో ప్రకారం వెంటనే పనిలో పెట్టించాలని కోరారు. చట్ట విరుద్ధంగా పనిలో ఆపి కార్మికులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్ నెల నుండి పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో పళనిస్వామి

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఇంద్రకీలాద్రి దుర్గమ్మను తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కె.పళనిస్వామి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారిణి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

30న శంఖారావ స్ఫూర్తి దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 30న శంఖారావ స్ఫూర్తి దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎపి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు తెలిపారు. బుధవారం విజయవాడ పడమటలోని బ్రహ్మంగారి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో 60 వేల మందితో బ్రహ్మంగారి మఠంలో విశ్వబ్రాహ్మణ శంఖారావాన్ని పూరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పి.పూర్వాచార్యులు, ప్రధాన కార్యదర్శి తాడికొండ రంగబాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కే సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు శోభన్ బాబు, సిద్ధాంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-మైలవరం: లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో గొల్లపూడి ఆంధ్ర హాస్పటల్ సహకారంతో బుధవారం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా గవర్నర్ లయన్ జె. ఎన్. శంకర్ గుప్తా శిబిరాన్ని ప్రారంభించారు. కిడ్నీ, గుండె, కళ్లు, ఎముకలు, ఫిజియోథెరపీ, దంతాలకు సంబంధించిన వ్యాధులకు లయన్ డాక్టర్ కామినేని అచ్యుతబాబు వైద్య బృందం సేవలందించింది. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త లయన్ ఎస్వియన్ నివృత్‌రావు, సర్పంచ్ జి మంజుభార్గవి, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ చలవాది గుప్తహరీష్ కుమార్, గ్యాట్ మార్కెటింగ్ చైర్ పర్సన్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, మైలవరం అను హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శంకర్ గుప్తా

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గంపలగూడెం: మండల కేంద్రమైన గంపలగూడెంలో గురువారం పలు అభివృద్ధి పనులకు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి శంకుస్థాపన చేయనున్నట్లు ఈవో గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల మంచినీటి సౌకర్యార్థం బోరు బావి, పైపులైను విస్తరణ, సిసి రోడ్లు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 11 కెవి ఐరన్ యార్డ్ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈ నెల 28వ తేదీ గురువారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు కరెంట్ ఆఫీస్ ఎదురు పాత యం.ఐ. జి బ్లాకులు, యల్.ఐ.జి బ్లాకులు, ఐరన్ యార్డ్, రిలయన్స్ పక్కన పడమటవారి వీధి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వెళ్తున్న బుల్లెట్ బైక్ ఢీకొని గౌరవరం గ్రామానికి చెందిన చివటం సీతారాములు (62) మృతిచెందాడు. గేదలకి పశువులకి మేత తీసుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుమారుడు ఇశ్రాయేలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కౌలు రైతులందరికీ పంట రుణాలివ్వాలి

ప్రజాశక్తి-నందిగామ: సిసిఆర్సి కార్డు ఉన్న ప్రతి కౌలు రైతుకు లక్ష రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని ఎపికౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ లీడ్ బ్యాంకు మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 40 వేల మందికి కౌలు కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సిసిఆర్‌సి కార్డులు ఉన్న కౌలుదారులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నాయని పేర్కొన్నారు. డబుల్ ఫైనాన్స్ ఇవ్వటం సాధ్యం కాదని అంటున్నారన్నారు. భూ యజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా సిసిఆర్సి కార్డు ఉన్న ప్రతి కౌలు రైతుకి పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రియాంక మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డులు ఉన్న దేవాలయ భూముల సాగు చేసే కౌలుదారులందరికీ రుణాలు ఇవ్వటం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు, జి. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

పంట నమోదు

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు మండలంలోని లక్ష్మీపురం, కోకిలంపాడు గ్రామాలలో ఈ-పంట నమోదు ప్రక్రియను వ్యవసాయ అధికారిని సాకా నాగమనెమ్మ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం కోకిలంపాడు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సౌజన్యంతో జరిగిన శిక్షణా కార్యక్రమంలో వెదజల్లే వరి సాగులో తీసుకో వలసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు జి. కేనడి, టెక్నికల్ వ్యవసాయ అధికారి స్వప్న, మండల వ్యవసాయ అధికారి పద్మ, గ్రామ ఉద్యాన సహాయకులు శాంత కుమారి, కష్ణ కుమారి, రైతులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలి

ప్రజాశక్తి-కల్లెక్టరేట్ (కృష్ణా) : లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, సామాజిక న్యాయానికి సమాధి కడుతున్న బిజెపి మతోన్మాద విధానాలను ప్రతి ఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పవన్ కుమార్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు చీకటి రాజేష్ పిలుపునిచ్చారు. దళిత హక్కుల రక్షణ, సామాజిక న్యాయం సాధనకు ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను మగ్గాల కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ల గడుస్తున్నా దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడిచి మనువాదాన్ని నెత్తికెత్తుతుందన్నారు. అనాగరిక కాలం వైపు సమాజాన్ని నడిపిస్తున్నదని విమర్శించారు. వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులపై దాడులు చేసిన వారికి వత్తాసుగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల ఓట్లు పొందుతూ వారి బతుకులలో నిప్పులు పోస్తున్నారన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మరొక పథకానికి మరలించి దళిత గిరిజనులకు తీవ్ర అన్యాయాన్ని తలపెట్టారన్నారు. దళితుల్లో చదువుకున్న నిరుద్యోగులు రోజురోజుకీ పెరుగుతున్నారని తెలిపారు. లక్షలాది ఎస్సి, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9/77 అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించి దళితుల భూములు అన్య క్రాంతం అయ్యేందుకు మార్గాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.శర్మ, పట్టణ కార్యదర్శి పి. రాజు పట్టణ కమిటీ సభ్యులు జి పురుషోత్తం, పి వేణు, కె భాను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ జయరావు, ఏ. సతీష్ సువర్ణ రాజు పాల్గొన్నారు.

నిరుద్యోగుల కోసమే జాబ్‌మేళా

ప్రజాశక్తి -మచిలీపట్నంరూరల్ : నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్‌మేళా ఏర్పాటు చేయడం గర్వకారణమని ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల అధికారి బి.ప్రసాద్ తెలిపారు. బుధవారం మచిలీపట్నంలో జిల్లా ఉపాధి కార్యాలయం (మోడల్ కెరీర్ సెంటర్), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లేడీ యాంప్థిల్ ప్రభుత్వం కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ఆనంద్ బాబు అధ్యక్షతన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్నా కృషిని కొనియాడారు. అనంతరం జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి జాబ్ మేళా కి హాజరైన నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాలను ప్రకారం ముందు ముందు ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ జాబ్ మేళాలో 200 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరవ్వగా 43 మంది ఉద్యోగాలకు ఎంపిక య్యారు.ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన యువతీ, యువకులకు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఎక్జిక్యూటివ్ సందీప్ మరియు యంగ్ ప్రొఫెషన్ ఎస్.జయ రాజు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కార్యా లయ సిబ్బంది వెంకటేశ్వర రావు,కళాశాల సిబ్బంది, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి హ్యాకథాన్ పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకలను పురస్కరించు కుని అక్టోబర్ 27, 28 తేదీలలో జాతీయ స్థాయి లో ప్రాజెక్టు ఎగ్జిబిషన్ అండ్ టెక్-ఇన్నోవేటివ్ హ్యాకథాన్‌ను నిర్వహించ నున్నారు. దీనికి సంబంధించిన ప్రకటన చిత్రాన్ని ఎస్.ఆర్.జి.ఈ.సి. రజతోత్సవ వేడుకల కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్. ఎన్.ఆర్.వి. ప్రసాద్ జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీల ప్రకటన పత్రాన్ని కళాశాల ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలు అక్టోబర్ నెల 27 తేదీ న ప్రాజెక్ట్ మోడల్, డ్రోన్ అప్లికేషన్స్, రోబో-రేస్, ఎలక్ట్రికల్, సోలార్ ఆధారిత ఆటోన మస్ వెహికల్స్, 28 వ తేదీ నిరవధికంగా 24 గంటల పాటు హ్యాకథాన్ పోటీలు నిర్వహించి, సుమారు 1 లక్ష 8 వేల రూపాయల నగదు బహుమతిని, ధృవీకరణ పత్రా లను విజేతలకు ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డా.ఎం. ఆర్.సి.హెచ్. శాస్త్రి, కో ఆర్డినేటర్ ఈ.సి.ఈ. విభాగం మెంటర్ డాక్టర్ ఎం. కామరాజు, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, ఈ.ఈ.ఈ. విభాగం మెంటర్ డాక్టర్ ఎం.శివ కుమార్ పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఈనెల 29న 'విజయవాడలో' జరిగే "మహాధర్నా" ను జయప్రదం చేయాలని కోరుతూ కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉయ్యూరు మండలం బోళ్లపాడు గ్రామంలోపోస్టర్ విడుదల కార్యక్రమం చేయడం జరిగింది. సందర్భంగా కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గోపాల్, తిరపతయ్య మాట్లాడుతూ ఈ దేశంలో దళితులపై దాడులు హత్యలు అత్యాచారాలు అనేక రూపాల్లో కొనసాగుతూ ఉన్నది దళితులకు పేదలకు భూ పంపిణీ చేయకుండా దళితులను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అణగదొక్కే పద్ధతుల్లో అధికార పార్టీలే చేస్తున్నాయన్నారు. అదే విధంగా ఈ దేశంలో మన ధర్మ సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న బిజెపి పార్టీ అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్ విహెచ్పి బలిజ బజరంగదళ్ వీరికి అనుకూలంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందన్నారు. మన ధర్మ సిద్ధాంతాన్ని వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈనెల 29వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమంలో దళితులు పేదలు పాల్గొనాలని కోరారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేయాలని, దళితులపై దాడులు వివక్షత కట్టాలని, కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేయాలని, డప్పు కళాకారులు చర్మ కళాకారులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కాటికాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్లతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుమారి, వెంకమ్మ, వసంత, జి.విజయ, చిన కుమారి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం' : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతృప్తిస్థాయి పెంపొంది చేందుకు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం నందివాడ మండలంలోని కొండపల్లి కన్వెన్షన్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇప్పటివరకు ఉంగుటూరు, కోడూరు, మొవ్వ మండలాల్లో జెకెసి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్లో ఉన్నవి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడలన్నారు. నేడు నిర్వహించిన కార్యక్రమంలో 33 అర్జీలు అందాయని, మండల పరిధిలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద 12 అడుగుల విస్తీర్ణంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరంఉచిత వైద్య శిబిరం, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ మాసోత్సవ శిబిరం, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్వాక్రా ఉత్పత్తుల శిబిరాలను సదర్శించారు ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ వెంకటరమణ, ఆర్డీవో పద్మావతి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, డిఎస్ఓ పార్వతి పాల్గొన్నారు.



ముందస్తు నోటీసులు ఇవ్వడం హేయం

ప్రజాశక్తి-మొవ్వ : కౌలు రైతులకు నోటీసులు కాదు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా రైతులకు నాయకులకు పోలీసులు నోటీసులు ఇవ్వడంపై ఆయన మండిపడ్డారు. విజయవాడలో జరిగే ధర్నా కు అనుమతులు లేవుకావున కౌలు రైతులు రైతు నాయకులు సిటియు నాయకులు ధర్నాకు వెళ్ళవద్దని ముందస్తు నోటీసులు జారీ చేయటం హేయమైన చర్య అని అన్నారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరడం నేరమా అని ప్రశ్నించారు.మండల సిటియు కార్యదర్శి కాకి రాజశేఖర్ కు పోలీస్ లు నోటీస్ అందించినట్లు ఆయన తెలిపారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకపు శాఖ.ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ మచిలీపట్నం పరిధిలో గల ఖాళీగా వున్న అంగన్వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మచిలీపట్నం ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సీ డి పి ఓ కె గ్లోరి తెలిపారు. మచిలీపట్నం మండలం మచిలీపట్నం అర్బన్ మరియు గూడూరు మండలం లలో అంగన్ వాడి కేంద్రములలో మిని అంగన్ వాడి కార్యకర్త మరియు అంగన్ వాడి సహాయకురాల పోస్టులు మచిలీపట్నం మండలం క్యాబిల్ పేట-2 (మిని అంగన్ వాడి కార్యకర్త), చిన్నకర్రగ్రహారము (అంగన్ వాడి సహాయకురాలు) గూడూరు మండలం తరకటూరు -11(అంగన్ వాడి సహాయకురాలు) జమ్మిరామరాజు పాలెం (అంగన్ వాడి సహాయకురాలు) మచిలీపట్నం అర్బన్ సుకర్లాబాద్ యస్.టి (అంగన్ వాడి సహాయకురాలు),చెంపాచేరువు (మిని అంగన్ వాడి కార్యకర్త) ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థినులు 10 వ తరగతి ఉత్తీర్ణులై 21 నుండి 35 సం. వయస్సు ఉండాలని, అన్ని ధ్రువీకరణ పత్రాలతో అక్టోబర్ 5వ తేదీ లోపు ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ మచిలీపట్నం కార్యాలయమునకు దరఖాస్తులను అందజేయవలెను అని ఆమె కోరారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు జడ్‌పి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఘంటసాల : కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈనెల 26న మంగళవారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహించిన అండర్ 17, అండర్ 14 బాలబాలికల సాఫ్ట్ బాల్, బేస్ బాల్ సెలక్షన్స్ నందు ఘంటసాల మండలానికి చెందిన ఘంటసాల జడ్పీ హైస్కూల్ నుంచి ఏడుగురు, గోగినేని పాలెం జడ్పీ హైస్కూల్ నుంచి 20 మంది, శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని ఆయా పాఠశా లల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు అభినందించారు.

దేశాభివృద్ధికి సహకరించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మహనీయులు త్యాగాల ఫలితమే మనం అను భవిస్తున్న స్వాతంత్రమని, వారి పోరాట స్ఫూర్తితో దేశాభివృద్ధికి మనవంతు సహకారమందించాలని ఎంఈఓ బట్టు సురేష్ విద్యార్థులకు సూచించారు. రంగన్నగూడెం ఎంపియుపి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మేరీ మిట్టీ- మేరీ దేశ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పంచప్రాణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపిటిసి పుసులూరి లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు. కసుకుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : పోషణమహ కార్యక్రమంలో భాగంగా కష్టాపురం సచివాలయంలోని కొత్త హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ పరిధిలో పోషకాహార మాసోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సి రాణి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కల్గిన ఆహారం గురించి వివరించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కల్గిన వంటలు అంగన్ వాడి కార్యకర్త లు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, ఎం.పి.టీసీ.సీతారామయ్య, గర్భిణీలు, బాలింతలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

విజయవాడ కోర్టుల వద్ద నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, ఉన్న చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, న్యాయవాదుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విజయవాడలోని సివిల్ కోర్టుల వద్ద న్యాయవాదులు ఆందోళన నిర్వహించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు న్యాయవాదులు కొద్దిసేపు తమ విధులను బహిష్కరించారు. అనంతరం సివిల్ కోర్టుల సముదాయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్ల కార్డులతో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో (ఐఎఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమ నిధి కింది ఇవ్వాల్సిన రూ.75 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, సంక్షేమ నిధిని రూ.12 లక్షలకు పెంచాలని, మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాల్సిన పెండింగ్ మ్యాచింగ్ గ్రాంట్ రూ.30 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.బి.సుందర్, కార్యదర్శి జున్ను శ్రీధర్, ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి.పరమేశ్వరరావు, కె.సుధాకర్ రాజు, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా విధులకు హాజరయ్యే ఆశాలకు టిఎ, డిఎలు చెల్లించాలి

కలెక్టర్‌కు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : దసరా నవరాత్రి ఉత్సవాల్లో, డ్యూటీల్లో పాల్గొనే ఆశ వర్కర్లకు, టీఏ, డిఏ లు చెల్లించాలని ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. వీరంతా ప్రభుత్వం ఇచ్చే పారితోషకం రూ.10 వేలపైనే ఆధారపడి జీవనం సాగించే, దళిత బలహీన వర్గాలకు చెందినపేద మహిళలని పేర్కొన్నారు. అలాంటివారికి ప్రతీరోజు గుడి వద్దకు డ్యూటీకి రావడం, వెళ్లడం ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. ఈసంవత్సరమైనా కలెక్టర్ జోక్యం చేసుకొని, అక్టోబర్ 15 నుండి జరిగే దసరా ఉత్సవాలలో, డ్యూటీలు చేసే ఆశ వర్కర్లకు, టీ ఎ లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఢిల్లీ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ టీఏలు చెల్లించే విధంగా, సంబంధిత అధికారులతో మాట్లాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పి. శ్రీలక్ష్మి, ఈ.దుర్గా లక్ష్మి, యస్. జోష్న, పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల కరపత్రం ఆవిష్కరణ

విస్సన్నపేట : యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ప్రారంభ వేడుకల కరపత్రాన్ని బుధవారం విస్సన్నపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 1న విజయవాడలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిసి హెచ్‌వి.సూర్యనారాయణ, విస్సన్నపేట నాయకులు

వి.వెంకటేశ్వరరావు, ఎ.మురళీ, కె.శ్రీనివాసరావు, డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పాపారావుకు అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన బుధవారం వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు జరిగాయి. నగరంలోని బాలోత్సవ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో సిసిఎల్‌ఎ అడిషనల్ సెక్రటరీ, సెర్ప్ సిఇఒ ఎ.ఎమ్‌డి.ఇంతియాజ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రతిభా పురస్కార్ అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు పొందిన వారి లో ఫొటో గ్రాఫర్ పాపారావు తదితరులు ఉన్నారు. ఈ కారక్రమంలో తమ్మా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న పాపారావు

కట్టలేరుపై వంతెన కలేనా?

(మొదటి పేజీ తరువాయి)

గంపలగూడెం మీదుగా, అలాగే హనుమాన్‌జంక్షన్, నూజివీడు, విస్సన్నపేట, తిరువూరు, గంపలగూడెం మీదుగా తెలంగాణా వెళ్లేందుకు ఈ వంతెనే ప్రధాన వారధిగా ఉంది. గంపలగూడెం మండల ప్రాంత ప్రజలు అత్యవసర వైద్య సేవల నిమిత్తం విజయవాడ వెళ్లాలంటే ఈ వంతెన దారి తప్ప మరొకటి లేదు. గంపలగూడెం మండలంలోని 24 గ్రామాలతోపాటు తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు నిత్యం ఈ వంతెనపై రాకపోకలు జరుపుతుంటారు. వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ వంతెన కారణంగానే గంపలగూడెం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందింది. 45 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెనపై కాలక్రమేణా వాహనాల రద్దీ పెరిగింది. అంతేగాక తరచూ వచ్చే వరదలను తట్టుకుంటోంది. అయితే 2018 జూలై, ఆగస్టుల్లో కురిసిన అధిక వర్షాలు, వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కూలిపోయింది. దీంతో అప్పటి నుండి ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విజయవాడ వెళ్లాలంటే మరో 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనికితోడు అదనపు ఖర్చులు అవుతున్నాయి. పాలకులు తరచూ తాత్కాలిక రహదారి నిర్మించడం, పలుమార్లు వచ్చిన వరదలకు అది కొట్టుకుపోవడం జరుగుతోంది. అంతేగాక దానిని పునరుద్ధరించేందుకు వారాల తరబడి జాప్యం జరుగుతోంది. బ్రిడ్జి కూలి ఐదేళ్లవుతున్నా కొత్తది నిర్మించలేదు. ప్రభుత్వాలు మారినా ఫలితం లేకుండా పోయింది. వంతెన నిర్మించకుండా కాలం గడుపుకుంటూ పోతున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులుగానీ, అధికారులుగానీ నిధుల గురించి నోరు మెదపడంలేదు. ఎంఎల్‌ఎ రక్షణ నిధి బ్రిడ్జి నిర్మాణంపై రోజుకో మాట చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తుందోలేదో చూడాలి. లేకుంటే వచ్చే ఎన్నికల్లో తగినవిధంగా బుద్ధిచెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రజలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

అదనంగా 20 కిలోమీటర్ల ప్రయాణం

అత్తనూరి వెంకటశివారెడ్డి, ప్రముఖ వ్యాపారి, కనుమూరు

నూతన వంతెన నిర్మించకపోవడంతో 20 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఆర్థిక నష్టంతో పాటు కాలయాపన జరుగుతోంది. వరదలు వస్తే రైతుల దుస్థితి వర్ణాతీతం. ఇప్పటికైనా వంతెన పనులు ప్రారంభించాలి.

ఆస్పత్రికి వెళ్లాలంటే మరో దారిలేదు

సంగెపు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికుడు, పెనుగొలను

బ్రిడ్జి లేకపోవడంతో ఆస్పత్రికి వెళ్లాలంటే తాడు తెగుతోంది. వేరే దారిన పోవాలంటే వందలాది రూపాయలు అదనంగా ఖర్చవుతున్నాయి. పూటల తరబడి సమయం పోతోంది. ఈలోపు ప్రాణాలు కూడా పోయే పరిస్థితి ఏర్పడుతోంది. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

వ్యాపారాలు దెబ్బ తిన్నాయి

కొదుమూరు సూర్య ప్రకాష్, ప్రముఖ వస్త్ర వ్యాపారి, గంపలగూడెం

రెండు రోజులు వర్షం పడితే చాలు ఆ కట్టలేరు వంతెన డైవర్షన్ రహదారి కూడా ధ్వంసం అవుతోంది. 20 గ్రామాల నుండి వినియోగదారులు మా వస్త్ర దుకాణానికి వస్తారు. రాకపోకలు నిలిచిపోతే వారాల తరబడి బేరాలు ఉండవు. అద్దె చెల్లింపు, గుమస్తాల జీతాలకు ఇబ్బంది పడుతున్నాం. ప్రజల ఇబ్బందులను ఎరిగి కట్టలేరుపై వంతెనను వెంటనే నిర్మించాలి.

ఉపాధికి ఇబ్బంది కలుగుతోంది

కొర్రకప్పు ఎల్లయ్య, టైలర్, కొత్తపల్లి.

కట్టలేరు వంతెన నిర్మాణం జరగనందున మాలాంటి రోజువారి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులు పని చేయకపోతే జీవనం ఇబ్బందిగా ఉంటోంది. వంతెనపై రాకపోకలు లేని సమయాల్లో మాలాంటి కార్మికులకు ఇల్లు గడవని పరిస్థితులు వస్తున్నాయి. త్వరగా బ్రిడ్జి నిర్మాణం జరిగితే కార్మికుల కుటుంబాలు పస్తులుండవు.

మా లావాదేవీలన్నీ వంతెన అవతలి గ్రామాలతోనే

పిల్లంశెట్టి విశ్వనాథ నాగేశ్వరరావు, క్రాంతి ట్రాన్స్‌పోర్ట్, గంపలగూడెం

దీర్ఘకాలికంగా వంతెన నిర్మాణం జరగనందున ఎన్‌టిఆర్, తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లాల మధ్య రాకపోకలు సరిగా జరడంలేదు. మా ట్రాన్స్‌పోర్టుకు వివిధ రకాల సరుకులు పంపేందుకు వంతెన అవతల గ్రామాలే మాకు పట్టు. వందలాదిమంది కస్టమర్లు వచ్చి పోవాల్సి ఉంటుంది. ఈ ఐదేళ్ల కాలంలో అనేకసార్లు దుకాణాల అద్దె చెల్లింపు ఇబ్బందిగా మారింది. ఎప్పుడు వర్షం పడినా అటువారికి, ఇక్కడ మాకు ఇబ్బందులే. బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడవుతుందా అని ఎదురుచూసి చూసి కళ్లు కాయలుకాస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.

విద్యార్థులకూ ఇబ్బందులే

పెమ్మిరాజు శ్రీనివాసరావు, వ్యవసాయదారు, వినగడప

వంతెన కూలిపోయిన సంవత్సరం నుండి మా గ్రామంలో పిల్లలు బడికి కూడా సరిగా పోవడం లేదు. చుట్టూ తిరిగి పోవాలంటే ఒకపూట పడుతుంది. పాఠశాల 3 కిలోమీటర్లు దూరంలో ఉంటే వంతెన లేక 20 కిలోమీటర్లకు పెరుగుతుంది. ఛార్జీల మోత కూడా భరించలేరు. వ్యాపారులు, వ్యవసాయదారులు ఇబ్బంది పడుతున్నారు. మందు కట్టలు తేవాలన్న చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. ఈ వంతెన నిర్మాణం ఎప్పుడో అవుతుందనుకున్నాం. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఎంఎల్‌ఎగారు మూడుసార్లు నిధులు వచ్చాయన్నారు. వస్తే పని జరిగేదిగా.

అంగన్వాడీల ర్యాలీ

విస్సన్నపేట : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమంలో అక్రమ అరెస్టులను ఖండిస్తూ బుధవారం విసన్నపేట ప్రధాన రహదారి కోడలిలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, కెవిపిఎస్ నాయకులు మేకల జ్ఞాన రత్నం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సునీల్ అంగన్వాడి వర్కర్ యూనియన్ నాయకురాలు పద్మ నిర్మల సునీత పాల్గొన్నారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది.

In the court of the Principal senior civil judge at Vijayawada.

S.O.P No: 31/2023

Between:-

1) Gunnam Rama Krishna.

2) Gunnam Venkata Ramani

3) Vemulapalli Jaswanth

............Petitioners

And

Nill ....Respondents

పై నెంబరు కోర్టులో సక్సేషన్ పిటీషన్ 31/2013లో సక్సేషన్ సర్టిఫికేట్ కోసం పిటీషనర్స్ అప్లయి చేసినారు.సదరు చనిపోయిన జి. శ్వేత యొక్క ఇన్సూరెన్సు క్లయిమ్ నందు రావలసిన పైకం పొందుటకు పిటీషన్ దాఖలు చేసినారు,సదరు పిటీషన్ పై ఏవరికైన ఎలాంటి అభ్యంతరాలు ఉన్నయెడల అభ్యంతరాలును తెలుపుకొనుటకు శ్రీ కోర్టు వారు ది.20-10-2023 నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదిన ఉదయం గం॥ 10 :30 ని॥లకు స్వయంగా గాని, లేక మీ తరుపున న్యావవాది ద్వారా గాని హాజరై తమకు గల అభ్యంతరములు తెలియ జేయ గలరు. లేనిచో పిటీషనర్స్ అప్లయి చేసికొనిన సక్సేషన్ సర్టిఫికేట్ ను మంజూరు చేయుదురని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

శ్రీ కోర్డువారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు

ఐ.ప్రణవ ప్రకాష్,న్యాయవాది, కస్పావారి వీధీ, గవర్నరు పేట విజయవాడ-2. ఫోన్:9246478897

సర్టిఫికెట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం కొణతమాత్మకూరు గ్రామ వాస్తవ్యులు మత్కాల చరణ్ సాయి, తండ్రి సాంబశివరావు సంబంధించిన పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది. సర్టిఫికెట్ నెంబర్ 1812131752. కొణతమాత్మకూరు గ్రామం నుండి నందిగామ గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో సర్టిఫికెట్ పోయినది. సదరు సర్టిఫికెట్ దొరికిన వారు సెల్ నెం. 6281 947464 కు సంప్రదించి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణ గ్రామ వాస్తవ్యులు గోపిశెట్టి ధనలక్ష్మి, భర్త మల్లారెడ్డి సంబంధించిన పాస్ పోర్టు పోయినది. పాస్‌పోర్టు No. **S2645918**. జిరాక్స్ నిమిత్తము నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ కు వెళ్తుండగా మార్గ మధ్యలో పాస్ పోర్టు పోయినది. సదరు పాస్ పోర్టు దొరికిన వారు సెల్. నెం.7337234884కు సంప్రదించగలరు. తగిన పారితోషిని ఇవ్వబడును.

CHANGE OF NAME

I, **VELAMATI M SATYAVANI** (Old Name), W/o **DAMA SRINIVASA RAO**, resident of D.No. 5-47, Plot No.-303, Devineni Residency, Gollapudi, Krishna-521225, Andhra Pradesh. I have changed my name from **VELAMATI M SATYAVANI** (Old Name) to **DAMA VANI** (New Name). Hereafter my name is known as **DAMA VANI**

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE COURT GUDIVADA

E.A.No. 106/2023 in E.P.No. 23/2023 in O.S. No. 101/2012

Between:

Katta Nageswara Rao, S/o. Jaganmohan Rao, Hindu, aged about 64 years, Propeties, Devapudi, Devapudi Village, Mandavali Mandal, Krishna Dist. ..D.H.R.

AND

Kandula Ramulu, (Died) and 3 others

... J.D.Rs.

పై నెంబరు పిటీషన్‌లో 2వ జెడిఆర్ అనగా కందుల మాధవి, భర్త లేట్ వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 19/11, చెంచుపేట, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా. వారికి శ్రీ కోర్టువారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున నోటీసులు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు పిటీషన్ లోని 2వజెడిఆర్ ది.12-10-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపు కోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 12-10-2023

ఇట్లు

శ్రీ జి.ఎల్.ఎన్.వి.అప్పాజి, బి.కాం., బి.ఎల్., డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది, గుడివాడ.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE COURT GUDIVADA

E.P.No. 23/2023 in O.S. No. 101/2012

Between:

Katta Nageswara Rao, S/o. Jaganmohan Rao, Hindu, aged about 64 years, Propeties, Devapudi, Devapudi Village, Mandavali Mandal, Krishna Dist...D.H.R.

AND

Kandula Ramulu, (Died) and 3 others

.... J.D.Rs.

పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్ అనగా కందుల మాధవి, భర్త లేట్ వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 19/11, చెంచుపేట, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా. వారికి శ్రీ కోర్టువారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున నోటీసులు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు ఇ.పి.లోని 2వ జెడిఆర్ ది.12-10-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పైనెంబరు దావా పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 12-10-2023

ఇట్లు

శ్రీ జి.ఎల్.ఎన్.వి.అప్పాజి, బి.కాం., బి.ఎల్., డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది, గుడివాడ.

మోకాళ్లపై నిలబడి నిరసన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : టిడిపి ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ జంక్షన్‌లో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు కార్యకర్తలు మోకాళ్లపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. కెఎస్ టాకీస్ రోడ్ లోని మండల పార్టీ అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు నివాసం నుంచి టిడిపి నాయకులతో కలిసి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, కోడూరుపాడు గ్రామ అధ్యక్షులు కొండపల్లి వెంకన్న, కార్యదర్శి బేతల ప్రవీణ్, మడిచర్ల గ్రామ కార్యకర్తలు భూక్యా రాజా, రాంబాబు, అజ్మీరా ఎన్టీఆర్, కొండా అంబేద్కర్ విగ్రహం వరకు మోకాళ్ళపై నడుస్తూ ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. గ్రామ వీధుల్లో మాజీ సీఎం చంద్రబాబుపై అక్రమ అరెస్ట్ ఖండిస్తూ సైకో పోవాలి సైకిల్ రావాలి,ఉయ్యాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 15వ రోజు రిలే నిరహరదీక్షలు చేశారు. నాయకులకు డా॥ మన్నెం భావానీశంకర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపిచంద్, పట్టణా, రూరల్ నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసి రావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, షేక్ జానీషరీఫ్, పొలాసి మామహేశ్వరరావు, దారపురెడ్డి మణేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** స్థానిక పార్టీ టిడిపి కార్యాలయంలో బుధవారం టీడీపీ, జనసేన శ్రేణులు రిలేదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు, తెలుగురైతు నాయకుడు కుర్రా నరేంద్ర నియోజకవర్గ పరిశీలకుడు జె. రాంబాబు, బోడెప్రసాద్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రంగారావు, ఈడే అంజిబాబు పాల్గొన్నారు. మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుర్నాధరావు, జయేదేవ్, వాసు, జనసేన నాయకులు చినకోటయ్య, ఓంకార్ తదితరులు దీక్షా శిబిరం సందర్శించి సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** చంద్రబాబుకు మద్దతుగా వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మండల నాయకులు గొరిపర్తి రవికుమార్ కూచిపూడి సుబ్బయ్య పొనుగోటి సత్యనారాయణ మాయ ర విజయబాబు జాజుల ప్రసాద్ యువత నాయకులు,తెలుగు మహిళలు,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉపసభపతి మండలి వద్ద ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలో భాగంగా బుధవారం టిడిపి కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్షలో మోపిదేవి మండలం మేరకనపల్లి కోసూరు వారి పాలెం టిడిపి జనసేన పార్టీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా బుద్ధ ప్రసాద్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ పార్టీ కార్యకర్తలు నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం సాయంత్రం బుద్ధ ప్రసాద్ రామకష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి హనుమాన్ ప్రసాద్, సేలం సురేష్, దాసరి వెంకటేశ్వరరావు, శోభిల శ్రీనివాసరావు, గౌరీ శంకర్, శోభిల రాఘవయ్య, కుక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో మాజీ మంత్రి వర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర , మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు , మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబు కు సంఘీభావం తెలియజేశారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న సిఐలు

ప్రజాశక్తి-మోపిదేవి : సిఐలుగా బాధ్యతలు చేపట్టే ముందు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని అవనిగడ్డ సిఐ ఎల్ రమేష్, చల్లపల్లి సిఐ నాగ ప్రసాద్‌లు బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవాదాయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ అధికారి బొప్పన సూర్యనారాయణ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ప్రసాదాలు చిత్రప టాలను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన సిఐలు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతను పర్యవేక్షించడం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నేరాల నియంత్రణ గంజాయి అక్రమ రవాణా వ్యవహారాల్లో కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

జంక్షన్‌కు చేరిన పాదయాత్ర

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీఎం కావాలంటూ పవన్ కళ్యాణ్ అభిమాన జన సైనికులు విశాఖపట్నం నుండి తిరుపతికి చేపట్టిన పాదయాత్ర బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కు బుధవారం చేరుకుంది. హనుమాన్ జంక్షన్ లో పాదయాత్రగా వస్తున్న జన సైనికులు గుండెపు చిరంజీవి, వడ్డాది సత్తిబాబు లకు గన్నవరం నియోజవర్గ నాయకులు చలమలశెట్ట రమేష్ బాబు ఆధ్వర్యంలో బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో సుంకర అర్జున్,గరికపాటి సురేష్, కోటప్రోలు భార్గవ్, వినయ్, బాబీ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : తనకున్నదానిలో నుండి సహాయం చేసే వారే నిజమైన సేవకులని ఫాదర్ గుజ్జుల మైఖేల్ అన్నారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని అమెరికన్ ఆసుపత్రిలో రోగులకు, పెద్ద ఆవుటపల్లిలోని వృద్ధులకు విన్సెంట్ ది పాల్ సొసైటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి కార్యాక్రమాన్ని నిర్వహించారు. సహాయక గురువు ఫాదర్ జాన్‌హరిష్, కౌన్సిల్ అధ్యక్షుడు యేలేటి విలియంజ్యోషి, విన్సెంట్ ది పాల్ సొసైటీ అధ్యక్షులు బొంతుబాబులు మాట్లాడారు. సొసైటీ ఆఫ్ విన్సెంట్ ది పాల్, మౌంట్ కార్మెల్‌చర్చి సభ్యులు, కె.డేవిడ్‌రాజు, ఆంథోని, భాస్కర్, సంఘ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

డిపిఒ వద్దకు పన్నులలొల్లి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీలో జరుగుతున్న కొత్త పన్నుల లొల్లి వ్యవహారం పంచాయతీ డిపిఓ వద్దకు చేరింది. 20 ఏళ్లుగా ఇక్కడ తిష్ట వేసుకున్న ఓ బిల్ కలెక్టర్ అక్రమ పన్నుల వసూళ్ల కు చక్రం తిప్పుతున్నాడని చెప్తున్నారు. ఇన్చార్జి కార్యదర్శి ఆదేశాల మేరకు షాపింగ్ మాల్స్, అపార్ట్మెంట్లు, భవన సముదాయముగా యజమానుల వద్దకు వెళ్లి కొత్తగా వెయ్యాలంటే లక్షలు రూపాయలు ఇవ్వాలని, అలా ఇచ్చిన వారికి తక్కువ పన్నులు వేస్తామని చెప్పడం జరుగుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. పంచాయతీ వార్డు సభ్యులు ఈ వ్యవహారంపై చాలా సీరియస్ గాతీసుకుని జిల్లా కలెక్టర్ కు, డిపిఓ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గత కొన్ని ఎదురుగా ఇంటిపనుల వ్యవహారంలో అధికారులు బిల్ కలెక్టర్లు కలిసి ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేసి జేబులు నింపుకున్నారని విమర్శలు వున్నాయి. ఇంత జరుగుతున్న ప్రజాప్ర తినిధులు కానీ ఉన్నత అధికారులు కానీ పట్టించుకున్న పరిస్థితి లేదనేది అంటున్నారు. పంచాయతీ ఆదాయానికి గండి కొట్టి బిల్లు కలెక్టర్లు తినేస్తున్నారని వాదన వార్డు నెంబర్ల నుంచి వినిపిస్తుంది. గతంలో ఇక్కడ పనిచేసిన కార్యదర్శి పాత్ర ఇందులో మెండుగా ఉందని అంటున్నారు. రాజకీయ నాయకులతో కలిసి ఇష్టం వచ్చినట్టుగా దోపిడీ చేశారని చెప్పగానే చెబుతున్నారు. ఇందులో భాగంగానే రాయ నగర్ ఏరియాలో, మర్లపాలెంలో పదునా తన భవనాలకు అపార్ట్మెంట్లకు చాలా తక్కువ పనులు వేసి డబ్బులు దండు కున్నారని ఆరోపిస్తున్నారు. దీనిని పరిశీలిస్తే..రాయనగర్ ఏరియాలో అపార్ట్మెంట్ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ఖరీదు రూ.30లక్షల నుండి 35 లక్షల వరకు పలుకుతుంది. మూడు బెడ్ రూమ్లో ప్లాటు రూ.45 లక్షల నుండి 50 లక్షలు ఉంది.అలాంటి ఫ్లాట్ కి పంచాయితీ పన్ను ఎంత వేశారు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఒక్కో దానికి రూ.1500 నుంచి రూ.1900 వరకు పంచాయతీ ఇంటిబందుగా వేయడం జరిగింది. అందుగ్గాను భారీగానే వసూళ్లు చేశారని ప్రచారం జరుగుతుంది. ఇందులో ఓ రాజకీయ నాయకుడు, వార్డు మెంబర్ భర్త చక్రం తిప్పాడట. సామాన్యుల ఎల్లకు వేలకు వేలు ఇంటి పండుగ వేసే అధికారులు లక్షల విలువచేసే అపార్ట్మెంట్లో ప్లాట్ లకు తక్కువ పన్ను వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని డిపిఓ తేల్చాల్సి ఉంది. దీనిపై కొంతమంది వార్డ్ నెంబర్లు కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిల్ కలెక్టర్లు లక్షల రూపాయలు ఇస్తేనే పన్నులు తగ్గించి వేస్తామంటూ షాపింగ్ మాల్స్ వారిపై ఒత్తిడి చేసిన విషయం తెలిసింది. గత 20 ఏళ్లుగా ఓ బి సి ఇక్కడే పాతికపోవడంతో అతని కను సన్నల్లో పన్నులు చేయ డానికి డబ్బులు వసూలు చేసే కార్యక్రమం జరుగుతుందని వార్డు నెంబర్లు చెబుతున్నారు. ఈ కొత్త పనుల లొల్లి వ్యవహారం చివరకు డిపిఓ వద్దకు చేరింది. ఇన్చార్జి కార్యదర్శి, బిల్ కలెక్టర్లు ఆయన వద్దకు వెళ్లారని తెలిసింది. ఆయన అందుబాటులో లేకపోవడంతో మరో రోజు రమ్మని చెప్పడంతో వారు వెనక్కి వచ్చేసారట. ఈ అక్రమ ముసోళ్ల వ్యవహారం చాలా సీరియస్ గా తీసుకున్నట్లు డిపిఓ వర్గాలు చెబుతున్నాయి. గన్నవరం నియోజకవర్గం ప్రజాప్రతినిధికి పలువురు ఫిర్యాదులు చేశారని తెలిసింది. తెలాపాపం తలా పిడికెడు అన్నట్టుగా అధికారులు కొంతమంది సిబ్బంది కలిసి విధంగా వ్యవహరించడంపై ప్రజాప్రతినిధులు మండి పడుతున్నారు. పంచాయతీ పరువు ఇప్పటికే పోయిందని, మరోసారి పోగొట్టేందుకు సిబ్బంది ప్రయత్నించడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపిఓ ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇదిలా ఉండగా చేయని పనులకు కూడా డబ్బులు చెల్లించాలంటూ ప్రతిపాదనలు పెట్టారని కొంతమంది వార్డ్ నెంబర్లు ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న కమిషనర్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

పెనమలూరు : మున్సిపల్ కాంట్రాక్ట్ ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాడిగడప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగాబూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాడిగడప మున్సిపల్ ఆప్కాస్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న హెల్త్ అలవెన్స్‌ను వెంటనే చెల్లించాలని, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం తాడిగడప మున్సిపల్ కమిషనర్ కార్మికుల వద్దకు వచ్చి సమస్యని వారం నుండి 15 రోజుల్లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సిహెచ్ రత్న కరుణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి మూర్తి, సిఐటియు ఉపాధ్యక్షులు మస్తాన్వలి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎండి కాసిం, 5వ పట్టణ నాయకులు పి లక్ష్మి, యూనియన్ యూనియన్ అధ్యక్షురాలు వై సరళ, కమిటీ సభ్యులువెంకట్ రెడ్డి, కే దుర్గారావు, కొండలు, బట్టు ఏసు మరియమ్మ, ఆర్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఖరీఫ్ -2023 పంట కాలంలో సాగు చేసిన పంటల వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని, ఈ- కేవైసీపీ చేయించుకోవటానికి ఈ నెల 30వ తేదీతో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ తెలిపారు. బుధవారం ఘంటసాలలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఘంటసాల మండలంలో 90 శాతం పై చిలుకు పంట వివరాలను ఈ - క్రాఫ్ లో నమోదు చేసి 25 శాతం ఈ- కేవైసీ పూర్తి చేయటం జరిగిందన్నారు.. ఇంకా పంటల వివరాలు (పంట పేరు, రకం, విత్తిన తేదీ, రైతు పేరు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబరు) నమోదు చేయించుకోవాల్సిన వారు మరియు ఈ-కేవైసీ చేయించుకోవలసిన వారు తుది గడువు 30 లోపు పూర్తి చేయాలని, తద్వారా రైతులకు ఖరీఫ్ 2023 వంట కాలంలో సాగు చేసినట్లుగా అధికారికంగా గుర్తిస్తారన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రంలోని విఏఏను సంప్రదించి ఈ-క్రాప్ లో నమోదు చేసి, ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని రైతులందరూ రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి ఈ పంట నమోదును చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ గణేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వరి, చెరుకు, ఉద్యాన పంటల రైతులు పంటల నమోదు చేయించుకోవడానికి, ఈ కేవైసీ పూర్తి చేయడానికి ఈనెల 30వ తారీకు ఆఖరి తేదీగా ఉందన్నారు.

వండర్ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణ స్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో వండర్ కిడ్స్ విద్యార్థులు కృష్ణ, దీరజ్, బాలాజీలు బహుమతులు సాధించడం అభినంద నీయమని స్కూల్ కరస్పాండెంట్ విష్ణుచైతన్య, ప్రిన్సిపల్స్ పులపా చంద్రశేఖర్, వడ్డాది కృష్ణకుమారిలు తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని వండర్ కిడ్స్ స్కూల్‌లో వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ వద్ద శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్‌బేబీ డాన్స్‌లో వండర్ కిడ్స్ జూనియర్స్ సత్తా చాటి, పలు విభాగాలలో డాన్స్ కాంపిటీషన్ పోటిలలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు కైవసం చేసుకోవడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ ఆర్య చైర్మన్ హర్షగౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జయంతి

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురం సితార సెంటర్ వద్ద గల బిటిఆర్ భవన్‌లో బుధవారం భగత్‌సింగ్ 116వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో దేశం కోసం స్వాతంత్ర సాధన కోసం 23 సంవత్సరాలకే చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడి ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశ సంపద పరిరక్షణ , లౌకిక రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు కె.సూరిబాబు, ఎస్.సుబ్బారెడ్డి, అప్పలరాజు, ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, సభ్యులు విక్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రచారభేరి

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గ నగర ప్రజా సమస్యల పరిష్కారంపై సిపిఎం ప్రజా భేరి పాదయాత్ర సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో బుధవారం 44, 45 డివిజన్లలో జరిగింది. విద్యాదరపురం లేబర్ కాలనీ, మర్రిచెట్టు సెంటర్, చెరువు సెంటర్, సితార ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రజా సమస్యల్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండ ప్రాంత పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రభుత్వ హామీ మేరకు ఉచితంగా పేదలకు ఇల్లు ఇవ్వాలని, డిడి చెల్లించిన వారికి ఇళ్ల కేటాయించాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు కే. సూరిబాబు, ఈవి నారాయణ, ఎస్ సుబ్బారెడ్డి, 44 డివిజన్ కార్యదర్శి ఆర్. మోహన్, 45వ డివిజన్ కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, పుల్లారావు, అప్పలరాజు, కే.శేషమని, విక్రమ్ లక్ష్మి, పి.మంగ, సుదర్శన్, జి.వెంకటరావు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఎల్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం మైలవరం బార్ అసోసియేషన్ వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధార్పు వెంకటరావు మాట్లాడుతూ న్యాయవాదులపై నిత్యం దాడులు జరుగుతున్నాయని, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదు ఆంజనేయులు, జి శ్రీనివాసరావు, ముల్లంగి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



బాలిక హత్యను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: వడ్డెర బాలిక భవ్యశ్రీ హత్యను నిరసిస్తూ ఎన్టీఆర్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, ఖాజి మాన్యం రోడ్‌లో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురం గ్రామంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని వడ్డెర బాలికను అతి కిరాతకంగా హత్య చేశారని, ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు, రామకృష్ణ, సాంబశివరావు, శివయ్య, శివప్రసాద్, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగంలో యువతను ప్రోత్సహించాలి

ఉత్సాహంగా 'యువ తరంగం' నాటక పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

జాషువా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నుండి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన యువనాటిక పోటీలు బుధవారమూ కొనసాగాయి. నవచైతన్య నాటక సమాజం విశాఖపట్నం వారిచే ఇంతింతై అనే నాటిక, జాబిల్లి కల్చరల్ సొసైటీ నిజామాబాద్ వారిచే అసురవేదం అనే నాటికలను ప్రదర్శించారు. సుమధుర కళానికేతన్ బాధ్యులు సామంతపు నరసరాజు మాట్లాడుతూ నగరంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న యువతను నాటక రంగం వైపు మళ్లించాలనే మంచి సదుద్దేశంతో ఇటువంటి నాటక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక, సుమధుర కళానికేతన్, ఆంధ్ర నాటక కళాసమితి, సిద్ధార్థ కళాపీఠం కలిసి యువతరాన్ని నాటక రంగంలో ప్రత్యేకంగా ప్రోత్సహించడం భావితరాలకు ఇది ఒక దిశా నిర్దేశంగా ఉంటుందన్నారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికీ నాటికలకు, నాటకాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలోనే నాటక రంగం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మా భూమి అనే నాటికను చూసే అనేక మంది పోరాటాలకు వచ్చే వారంటే అతిశయోక్తి కాదన్నారు. మహిళా వాసవ్య మండలి బాధ్యులు జి.రష్మి మాట్లాడుతూ కళల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు పర్చూరి అజయ్, గుండు నారాయణ, కొప్పుల అశోక్ పాల్గొన్నారు. అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కొండలరావు కళాకారులకు సర్టిఫికెట్‌లను, బహుమతులను అందజేశారు.

నేటి ప్రదర్శనలు: 28వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి సభ జరుగుతుంది. 6.30 గంటలకు విజయవాడ న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ వారి 'కపిరాజు', 7.30 గంటలకు విశాఖపట్నం నవరస థియేటర్ ఆర్ట్స్ వారి 'ముళ్లతీగలు', 8.30 గంటలకు మంగళవారి డాన్ బాస్కో స్కూల్ వారి 'శకుంతలోపాఖ్యానం' నాటికల ప్రదర్శనలు ఉంటాయి.

మాట్లాడుతున్న నరసరాజు, బహుమతులు అందజేస్తున్న కొండలరావు

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గంపలగూడెం: విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గంపలగూడెం విద్యుత్ స్టేషన్ ఎదుట బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం పెంచిన ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యవసాయానికి ఇస్తున్న తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా నాణ్యంగా సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక విద్యుత్ శాఖ అధికారి కొమ్ము వాసుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, మీసాల గోపాలకృష్ణ, జానపాటి వెంకటేశ్వరరావు, తేళ్లూరి శాంతకుమారి, గుంటుపల్లి వీరభద్రం, కుటుంబరావు, చెరుకు వీరారెడ్డి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పోషకాహార మహోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముండ్ల పాడు 2 అంగన్వాడీ కేంద్రాల్లో చిరు ధాన్యాలు లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రక్తహీనత, చిరు ధాన్యాలను రోజు తీసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చు అని ఐసీడీఎస్ సిడిపివో లక్ష్మి భార్గవి సూపర్ వైజర్ ఉషా రాణి నాగమణి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని ఆర్‌సిఎం కాంప్లెక్స్‌లో సుజనా ఫౌండేషన్ లో 3 నెలల టైలరింగ్ కోర్సు పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలకు సుజనా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వీరమచనేని కిరణ్ నందిగామ సుజనా ఫౌండేషన్ ఇంఛార్జి కొంగర దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా నందిగామ చైతన్య విద్యా సంస్థల అధినేత అమరనేని రమేష్ బాబు హాజరై ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు బల్లి కోమలి కమారి, సుజనా ఫౌండేషన్ ఇంచార్జిలు సజన్ కుమార్, ఇంతియాజ్ , తరుణ్, హరి మరియు మహిళలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్‌కు అటానమస్ హోదా

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ కొత్తపేటలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థకు యుజీసీ నుంచి అటానమస్ హోదా లభించినట్లు ఆ విద్యాసంస్థ కార్యదర్శి పడుచూరి లక్ష్మణస్వామి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ ద్వారా గుర్తింపు పొందిన తమ విద్యాసంస్థ ఇటీవల నాక్ ఏ డబుల్ ప్లస్‌ను సాధించిందన్నారు. దాని ద్వారా నేడు యుజీసీ నుంచి పది సంవత్సరాలకు అటానమస్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు వచ్చాయని వివరించారు. దీనివలన విద్యార్థులకు మరింత మేలైన బోధనను అందించటమే కాకుండా వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కళాశాల కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, హరగోపాల్, సూరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ జే. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. మణికంఠ, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ వీ. విజయదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంజనీరింగ్ కాలేజీ కార్యదర్శి లక్ష్మణస్వామి

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

మారథాన్ రన్‌లో కలెక్టర్ డిల్లీరావు



మారథాన్ రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో 5కె, 3కె యూత్ ఫెస్ట్ మారథన్ రన్ మీసాల రాజారావు బ్రిడ్జ సర్కిల్ వద్ద కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల యువతలో అవగాహన పెంచాలన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ముఖ్యంగా యువత జాగ్రత్త వహించాలన్నారు. ప్రస్తుత రోజులలో ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు అత్యాధునిక వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని వాటి వల్ల వారు ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. అనంతరం 5కె, 3కె రన్‌లో విజేతలకు నగదు బహుమతులను ప్రశంసా పత్రాలను కలెక్టర్ డిల్లీరావు అందజేశారు. 5కె రన్‌లో ప్రథమ బహుమతి పొందిన పైడిరాజుకి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి జి తరుణ్ కుమార్‌కు రూ.3 వేలు, తృతీయ బహుమతి పొందిన ఎస్‌కె బాజీ రూ.2,500, తేజ్‌రామ్, సాయిమనోజ్‌లకు వెయ్యి రూపాయలు ప్రోత్సహక బహుమతిగా అందజేశారు. 3కె రన్‌లో ప్రథమ బహుమతి బి.కరుణశ్రీ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి వి.హన్నా రూ.3 వేలు, తృతీయ బహుమతి ఆర్.రమ్య రూ.2,500, హిమబిందు, పృతి కీర్తనకు వెయ్యి రూపాయలు ప్రోత్సహక బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి కంట్రోలింగ్ ఆఫీసర్ డా. జి.ఉషారాణి, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా స్పోర్ట్స్ చీఫ్ కోచ్ అజీజ్, ఎయిడ్స్ ప్రోగ్రాం జిల్లా మేనేజర్ పి. కిరణ్, సూపర్‌వైజర్ ప్రశాంతి చౌదరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.